నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
మంగళవారం | మార్చి 19, 2024 | www.navatelangana.com

గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్య..!



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి గ్రామం శివారులో గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. తిప్పర్తి ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం అనిశెట్టి దుప్పలపల్లి గ్రామ శివారులో నీళ్ల బావిలో సుమారు 35 నుండి 40 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వ్యక్తిని చంపి బావిలో పడవేశారు. అతని మెడకు, కాళ్లకు తాళ్లతో కట్టి వేయబడి ఉంది. శవాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి కీ తరలించాం. కేసును దర్యాప్తు చేస్తున్నాం. వ్యక్తిని గుర్తించిన వారు సమాచారం అంది ఇవ్వాలి. వ్యక్తి సమాచారం తెలిసిన అనంతరమే పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంటుంది.

కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల సందర్శన

నవతెలంగాణ-చండూర్



స్థానిక కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను సోమవారం మానవ హక్కుల పరిరక్షణ సంఘం సభ్యులు పొనుగోటి అంజన్ రావు, ఎస్ఎసి మెంబెర్ మతిన్ అహ్మద్ , సీడబ్ల్యుసీ మెంబెర్ ఈల భాస్కర్ , ఎంఈఓ గురువారావు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించి బాల్య వివాహాల వలన కలిగే నష్టాల గురించి, బాలిక విద్య ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మంజుల ,తదితరులు పాల్గొన్నారు.

అడుగంటిన భూగర్భజలాలు

ఎండుతున్న వరిచేలు



కస్తాల గ్రామంలో ఎండిపోయిన వరిచేలు



- ట్యాంకర్లతో పొలాలకు నీళ్లు
- పశువులకు మేతగా వరిచేలు
- ఆగాగి పోస్తున్న బోర్లు
- ఆందోళన చెందుతున్న అన్నదాతలు

నవతెలంగాణ-చండూరు

పంటలు చేతికి వచ్చే సమయానికి భూగర్భ జలాలు అడుగంటి పోవడం, చుక్కనీరు రాకపోవడంతో వరి చేలు ఎండుతున్నాయి. సాగునీటికే కాదు తాగునీటికి సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి ప్రారంభంలోనే ఎండలు మండుతున్నాయి. రోజు రోజుకు భూగర్భజలాలు అడుగంటి నీరు లేక పంటపొలాలు ఎండిపోతున్నాయి. మండలంలోని కస్తాల గ్రామంలో వరి పంటలను పరిశీలించగా వరి పొలాలు ఎండిపోయాయి. బోర్లు ఎండిపోవడంతో చేతికొచ్చిన పంటను కాపాడుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరి కొంతమంది రైతులు వాటర్ ట్యాంకర్ల ద్వారా రోజు రూ.3000 ఖర్చు చేసి వరి పొలాలకు జీవం పోస్తున్నారు. మరి కొంతమంది రైతులు స్తోమత లేక అరుకాలం పండించిన పంటలను పశువుల మేత కు వదిలేస్తున్నారు. గ్రామంలో సుమారు 150 పైనే ఎకరాలు వరి పంటలు ఎండిపోయాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వట్టిపోతున్న బోర్లు

మండలంలో భూగర్భ జలాలు పడిపోతుండటంతో బోరు బావుల్లో నీరు పాతాళానికి చేరింది. నార్లు పోసిన సమయంలో ఓ మోస్తారంగా నీరు పోసిన బోరుబావులు ఇప్పుడు పూర్తిగా ఎండు ముఖం పట్టాయి. బోర్లలో నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. గతేడాది నాలుగు ఎకరాలకు పైగా నీరందించిన బోర్లు ఇప్పుడు ఎకరానికి సైతం నీరు సరిపోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికి వచ్చిన పంటలు ఎండిపోతుడటంతో రైతులు పెట్టుబడి డబ్బులు ఎలా కట్టాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం గుర్తించి నష్టపోయినా రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

నాలుగు ఎకరాల పంట ఎండిపోయింది.
రైతు కట్ట అంజనేయులు, కస్తాల గ్రామం



నాకు ఉన్న నాలుగు ఎకరాల్లో వరి సాగు చేశా, నెల రోజులుగా బోర్లు ఎండిపోవడంతో నాలుగు ఎకరాల పంట ఎండిపోయింది. నాలుగు ఎకరాలకు లక్ష రూపాయలు పెట్టుబడి వచ్చింది. పంట పండితే లక్షా 50 వేలు చేతికొచ్చేవి. అప్పుతెచ్చి పెట్టుబడి పెట్టినా. అప్పెట్ల తీర్చాలో తెలియట్లేదు.

ట్యాంకర్‌తో నీళ్లుపెడుతున్న
రైతు నాతాల అంజిరెడ్డి , కస్తాల గ్రామం



బోర్లు ఎండిపోవడం తో మూడు ఎకరాల వరి పంటకు ట్యాంకర్ సాయంతో రోజు రు.3వేల ఖర్చు చేసి నెల రోజులుగా వరి పంటకు నీరు అందిస్తున్నాను. మరో వారం రోజులు నీరు అందిస్తే పంట చేతికి వస్తుంది.

రెండు ఎకరాల్లో పంట ఎండిపోయింది
చొప్పరి లింగస్వామి, కస్తాల గ్రామం




మూడు ఎకరాల వరి పంట సాగు చేయగా.. నీరు లేక రెండెకరాల పంట ఎండి పోయింది. ఇప్పటికే వరి పంటకు పెట్టుబడి ఎక్కువ పెట్టాను. మరో 15 రోజుల్లో పంట చేతికొచ్చేది.ఇంతలో నీరు అందక పంటలు ఎండిపోయాయి.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి
సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం



ఆరుకాలం కష్టించి పండించిన పంట నీళ్ల లేక పోండిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. భూగర్భ జలాలు అడుగంటడంతో నీరు లేక పంటలు ఎండిపోయాయి. చేసిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కాక ఆందోళన చెందుతున్నారు.అధికారులు పరిశీలించి ఎకరాకు రు.40 వేల చొప్పున పరిహారమందించాలి

పదోతరగతి పరీక్షా కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభం కాగ్గా, కలెక్టర్ దాసరి చందన జిల్లా కేంద్రంలోని పలు పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా దేవరకొండ రోడ్డు లోని సెయింట్ ఆల్ఫోన్సస్ ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రానికి వెళ్లి అక్కడ పరీక్షకు కేటాయించిన విద్యార్థులు, హాజరైన వారు, గైర్ హాజరైన విద్యార్థుల వివరాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్ కే.బాలరాజును అడిగి తెలుసుకున్నారు. పరీక్షకు ఒక్కరు మినహాయించి మిగతావారు పరీక్షకు హాజరైనట్లు చీఫ్ సూపరింటిండెంట్ వివరించారు. కలెక్టర్ అక్కడ ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ పరీక్ష కేంద్రంలోకి ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్లను అనుమతించవద్దని, పోలీసు చెకింగ్ జాగ్రత్తగా చేయాలని, పూర్తిస్థాయిలో తనిఖీ చేసిన తర్వాత కేంద్రంలోకి వదలాలని, ఇతరులు ఎవరని పరీక్ష కేంద్రంలో అనుమతించవద్దని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గొల్లగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. 230 మంది విద్యార్థులను కేటాయించగా, 229 మంది హాజరు కాగా, ఒకరు మాత్రం గైర్హాజరైనట్టు సూపరింటిండెంట్ డి .చంద్ర నాయక్ కలెక్టర్ కు వివరించారు. జిల్లా విద్యా శిక్షణా సంస్థ ఆవరణలో ఉన్న విద్యాశాఖ కు సంబంధించిన పలు భవనాలు, ఇతర అంశాలను జిల్లా కలెక్టర్ డీఈవోతో అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేలా చూడాలనిఆదేశించారు. కలెక్టర్ వెంట డీఈవో బిక్షపతి, నల్లగొండ తహసీల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.

మేలైన వరి విత్తనాలను వినియోగించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రైతులు మేలైన వరి విత్తనాలను వినియోగించాలని కావేరి సీడ్స్ కంపెనీ ప్రతినిధి సుమన్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలంలోని దొండవారిగూడెంలో కావేరి ఎక్స్ప్రెస్ సీడ్స్ పంట సాగుచేసిన పంట పొలం వద్ద రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నీటి ఎద్దడి ఉన్నప్పటికీ గ్రామాన్ని చెందిన లింగంపల్లి సతీష్ అనే రైతు ఆరెకరాలలో కావేరి ఎక్స్ప్రెస్ సీడ్స్ సాగు చేశారని ఎకరానికి 48 బస్తాల ధాన్యం చొప్పున పంట పండిందని తెలిపారు. గతంలో తక్కువ సమయంలో పంట పండే వరి విత్తనాల కంటే ఈరకం నాణ్యంగా ఉందని, పచ్చగింజ లేదని రైతు తెలిపారు. కావేరి ఎక్స్ప్రెస్ సీడ్స్ వాడడం వల్ల 100 నుంచి110 రోజులలోనే అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. రైతులు సీజన్‌కు ముందు మేలు రకమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని కావేరి సీడ్స్ డీలర్ (కిసాన్ సీడ్స్) శ్రీనివాస్ అన్నారు. కావేరి సీడ్స్ నుంచి గతంలో చింటు మరియు టిల్లు అనే రకాలు ఇవ్వడం జరిగిందని, ప్రస్తుత పరిస్థితుల్లో నీటి ఎద్దడిని తట్టుకునేలా కావేరి ఎక్స్ప్రెస్‌ను ఇవ్వడం జరిగిందని కంపెనీ ప్రతనిధులు తెలిపారు. వచ్చే సీజన్ కీ మరికొన్ని మేలైన వంగడాలను తీసుకురానున్నట్టు తెలిపారు.

పంటలు ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి



నవతెలంగాన-చిట్యాలటౌన్

పంటలు ఎండిపోయిన రైతులకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బొంతల చంద్రారెడ్డి, బండ శ్రీశైలం ం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం, సీపీఐ(ఎం) మండల నాయకుల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువు వల్ల, నీరు లేక బోరు బావులు వట్టిపోయి వరిచేలు ఎండిపోయాయన్నారు. దీంతో రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని వ్యక్తం చేశారు.వరి పంటకు ఎకరానికి రూ.25వేల నష్టపరిహారమివ్వాలని కోరారు.పెట్టుబడి రాక రైతులు అప్పుల బాధ భరించలేక పోతున్నారన్నారు.అంతకు ముందు వెలిమినేడు గ్రామంలో ఎండి పోయిన పొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, ఆ పార్టీ రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు శీలా రాజయ్య, రైతు సంఘం నాయకులు లడే రాములు, దేశబోయిన స్వరూప, అరూరి శంభయ్య,మామిడి రాములు , లింగయ్య పాల్గొన్నారు.

మాజీ ఎంపీ దేవేందర్ గౌడ్‌ను కలిసిన జానయ్య

నవతెలంగాణ- నకిరేకల్



మాజీ రాజ్యసభ సభ్యులు తూళ్ళ దేవేందర్ గౌడ్ 71వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నకిరేకల్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కొండ జానయ్య గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాదులోని దేవేందర్ గౌడ్ నివాసంలో ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేశారు. అంతకుముందు నకిరేకల్ పట్టణంలోని కౌండిన్య కళ్యాణ మండపంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు భూపతి వెంకట్ నారాయణ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు మాధగోని వెంకన్న గౌడ్, కొండ శ్రీను గౌడ్, వార్డ్ కౌన్సిలర్స్ చెవుగోని సైదులు గౌడ్, చేవుగోని లక్ష్మీ నారాయణ గౌడ్, సొసైటి సభ్యులు కొండ వెంకన్న గౌడ్, సమ్మెట నగేష్ గౌడ్, ఉయ్యాల సైదులు గౌడ్, గోపగోని నాగరాజు గౌడ్ , చిట్ల నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పరిధిలోని ప్రతి రైస్ మిల్లులో ధాన్యం కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కొంతమంది రైస్‌మిల్లర్స్ మాత్రమే ధాన్యం కొనుగోలు చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని అన్నారు. రోజుల తరబడి మిల్లుల వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొందని, ధాన్యం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి దిగుమతి చేసుకోవాలన్నారు. ఇప్పటికే రైతులు వర్షాలు లేక బోర్లు ఎండిపోయి పంటకు సరైన నీరు అందక నష్టపోయారని, ధర విషయంలోనైనా రైతులు లాభం చేకూరేలా చూడాలన్నారు. సమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణచౌదరి తదితరులు పాల్గొన్నారు.

వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి

మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ జావీద్ ఆదేశించారు సోమవారం మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లోని పలు మిల్లులను సందర్శించి, ధాన్యం నాణ్యతలను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం మిల్లులకు రాగానే నాణ్యత పరిశీలించి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు రైతులను సాయంత్రం వరకు వేచి ఉండేలా చూడవద్దని, రైతులకు ఇబ్బందులు కలిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు అలసత్య వహించవద్దని సూచించారు. ఆయన వెంట ఆర్ఐ సురేందర్ సింగ్ ఉన్నారు.



భూ సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

సాగు భూముల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతాంగ సమితి ఆధ్వర్యంలో ఈనెల 23న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే భూ సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద భూ సదస్సు కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ హరగోపాల్, వ్యవసాయ ప్రొఫెసర్ అల్తాఫ్ జానయ్య, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, రైతు స్వరాజ్య వేదిక కన్నెగంటి రవి పాల్గొంటారన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి, బూసాని రంగారెడ్డి, నరసింహ, షాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏబీసీడబ్ల్యూఓ పై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఏబీసీడబ్ల్యూఓ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మం పాటి శంకర్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక బీసీ బాలికల హాస్టల్ వద్ద నిరసన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని వెంటబడిన తరగతుల సంక్షేమ అస్తుల వర్తలు విషయంలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని కోరారు. జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టల్లో వర్కర్ల సమస్య విపరీతంగా ఉందని విద్యార్థుల సంఖ్య ఉన్న హాస్టల్లో వర్కర్ల అవసరం ఉందని చాలాసార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. 62 మంది వర్కర్ల వద్ద లక్షల రూపాయలు చేతులు మారాయని అవినీతిపై విచారణ జరిపించి జిల్లా అధికారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదా నాయక్ నాయకులు రమేషు, ప్రసన్న, రవి, సానియా, నాగ పుష్ప, కళ్యాణి, కవిత పాల్గొన్నారు.

ప్రాజెక్టు పనులను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-నాంపల్లి

డిండి ఎత్తిపోతల, నక్కలగండి ద్వారా నీరు అందించే దిశగా కిష్టారాయినిపల్లి, చర్లగుడెం ప్రాజెక్టుపనులను త్వరితగతిన పూర్తిచేసి మునుగోడు , దేవరకొండ నియోజకవర్గాల ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాగిపని అంజాచారి కోరారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు లేక బోరు బావులు ఎండిపోయి రైతులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నాంపల్లిని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్ సహాయ కార్యదర్శులు ఊరుపాక వెంకటయ్య నేతాళ్ళరాజు, మండల కార్యవర్గ సభ్యులు కోరే సత్తయ్య, దండిగా వెంకటయ్య, బుషిపాక యాదయ్య, లక్ష్మయ్య, ఇద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.



బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిది

- రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు పొనుగోటి అంజన్ రావు



నవతెలంగాణ-నాంపల్లి

బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు పొనుగోటి అంజన్ రావు అన్నారు. మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సోమవారం సందర్శించి పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. బాలల హక్కులను కాపాడే బాధ్యత కేవలం కమిషన్ పైనే కాకుండా ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. ఆపదలో ఉన్న చిన్నారులను కాపాడేందుకు జిల్లా చైల్డ్ లైన్ పనిచేస్తుందని, 1098కి ఫోన్ చేయడం ద్వారా సత్వర న్యాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీఈఆర్టీ సభ్యులు డాక్టర్ సయ్యద్ మతిన్ అహ్మద్, మండల విద్యాధికారి గురువారావు, జిల్లా బాలల హక్కుల కమిషన్ సభ్యులు ఈద భాస్కర్, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్లు సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్ బంధనాదం సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆంధ్రా ప్రాంత ధాన్యం రాకుండా అడ్డుకుంటాం

నవతెలంగాణ -మిర్యాలగూడ



ఆంధ్రా ప్రాంతం నుంచి తెలంగాణ ప్రాంతానికి ధాన్యం రాకుండా చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి అడ్డుకుంటామని జేసీ శ్రీనివాస్ అన్నారు. సోమవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మిల్లర్లతో సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ధాన్యం దిగుమతుల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు ఇబ్బందులు కలిగించకుండా మిల్లర్లు అర్థం చేసుకోని సాధ్యమైనంతవరకు సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. అనేక ప్రతికూల పరిస్థితుల నడుమ రైతులు పంటలు సాగు చేశారని, దిగుమతుల విషయంలో వారిని ఇబ్బందులు పెట్టవద్దని అన్నారు. వ్యవసాయ, మార్కెటింగ్, మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులతో సంయుక్తంగా ప్రత్యేక మొబైల్ బృందాలను ఏర్పాటు చేసి ధాన్యం దిగుమతులు సకాలంలో జరిగేలా చూడాలన్నారు. ఏ సమయంలోనైనా ధాన్యం ట్రాక్టర్లు మిల్లుల వద్దకు వచ్చిన వెంటనే దిగుమతి అయ్యేలా చూడాలన్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చెక్‌పోస్టుల వద్ద తనిఖీ బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 48 గంటల్లో రైతుల సమస్యల పరిష్కారం కానట్లయితే గతంలో మాదిరిగా టోకెన్ విధానం అమల్లోకి తెచ్చే ప్రక్రియను చేపడుతామన్నారు. అధికారులతో చర్చించి రైతులు, మిల్లర్స్ సమన్వయంతో ముందుకు సాగి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.ఈ సమావేశంలో డీఎస్‌వో వెంకటేశ్వర్లు, డీఎంసీఎస్ నాగేశ్వర్‌రావు. జిల్లా వ్యవసాయ సంచాలకులు శ్రవణ్‌కుమార్, ఆర్డీవో శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ హరిబాబు, జిల్లా లీగల్ మెట్రాలజి అధికారి రామకృష్ణ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, వెంకటరమణచాదరి, రేపాల మధుసూదన్, బండారు కుశలయ్య, ధనమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

- డివిజన్లో 10 మంది గైర్హాజరు

నవతెలంగాణ-మిర్యాలగూడ



పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి .పట్టణ మండల పరిధిలోని 12 పరీక్ష కేంద్రాలలో 2662 మంది విద్యార్థులు హాజరు కావాల్సిందిగా పదిమంది గైర్హాజరయ్యారు. మొదటిరోజు తెలుగు సంస్కృతి పరీక్షలు జరిగాయి. పరీక్ష కేంద్రాలకు ఐదు నిమిషాలు ఆలస్యమైన అనుమతి ఇవ్వడంతో విద్యార్థులందరూ పరీక్షలు రాశారు. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పరీక్ష జరుగుతున్న సమయంలో పట్టణంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసి వేయించారు. ఆయా పరీక్ష కేంద్రాలను ఎంఈఓ బాలాజీ నాయక్ సందర్శించి పరీక్షలను తనిఖీ చేశారు.

2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
మంగళవారం | మార్చి 19. 2024 | www.navatelangana.com

ఎంపీ ఎన్నికల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు

నవతెలంగాణ-చివ్వెంల

పార్లమెంట్ ఎన్నికలలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలు సహకరించాలని ట్రైనింగ్ ఐపీఎస్ రాజేష్‌మీనా అన్నారు. సోమవారం చివ్వెంల, బండమీది చందపట్ల గ్రామాల్లో 50 మంది సీఐఎస్ఎఫ్ సిబ్బంది, చివ్వెంల పోలీస్‌స్టేషన్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీఐ సురేందర్‌రెడ్డి, ఎస్సై వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారుల నియామకం, షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ-హుజూర్‌నగర్





హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ కు జరగనున్న ఎన్నికల నిమిత్తం ఎన్నికల అధికారులుగా స్థానిక న్యాయవాదులు ఎమ్మెస్ రాఘవరావు వట్టికూటి ఆంజనేయులను ఎన్నుకుంటూ బార్ అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు సోమవారం తెలిపారు.ఈనెల 18, 19వ తేదీల్లో పోటీ చేసే అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. 20వ తేదీన పరిశీలన ఉంటుందని, 21వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు.26వ తేదీన ఎన్నికలు జరుగుతాయని, అదేరోజు ఎన్నికల ఫలితాలను ప్రకటిస్తామన్నారు



'చెరువులు, కుంటలలో పూడికలు తొలగించాలి'

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

పట్టణపరిధిలోని చెరువులు, కుంటలలో పూర్తిస్థాయిలో పూడికలు తొలగించి వాటి అభివృద్ధికి పాటుపడాలని పట్టణ మత్స్య పారిశ్రామిక సహకారసంఘం నాయకులు కోరారు.ఈ మేరకు సోమవారం రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డికి హైదరాబాదులో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం పట్టణ అధ్యక్షులు శీలం శ్రీను మాట్లాడుతూ పట్టణ పరిధిలో గల కుంటలు, చెరువులపై ఆధారపడి సుమారు 1000 కుటుంబాల మత్స్య కార్మికులు జీవనం సాగిస్తున్నారని తెలిపారు.చెరువులు, కుంటలు అన్యాక్రాంతం కాకుండా పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి వాటి రక్షణకు చేయూతనందించాలని కోరారు. ఊర చెరువు ట్యాంక్‌బండ్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు.ఈకార్యక్రమంలో నాయకులు మామిడి నర్సయ్య,చింతకాయల మల్లయ్య, ములకలపల్లి సీతారాములు, శీలం వెంకన్న,గోపమ్మ, యశోద తదితరులు పాల్గొన్నారు.



నకిలీ విత్తనాలతో నష్టపోయిన పంట పరిశీలన

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలంలోని కందగట్ల గ్రామంలో ఇటీవల నకిలీ విత్తనాలు నాటడంతో వారి పంట ముందుగానే కాయడంతో రైతు ఏర్పుల సైదులు వ్యవసాయ అధికారులకు తెలియజేశాడు.నష్టపోయిన వరిపంట పొలాన్ని మండల వ్యవసాయ అధికారి దివ్య సోమవారం పరిశీలించారు.పరిశీలనలో భాగంగా రైతు వేసిన పంటలో కొన్ని ముందే వరికంకులు రాగా కొన్ని ఆలస్యంగా వరికంకులు ఏర్పడుతున్నాయి. రైతు వేసిన విత్తనాలలో వేరే రకం ఏమైనా విత్తనాలు కలిస్తే ఈ విధంగా వచ్చే అవకాశం ఉన్నట్లు గమనిచారు.విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్, రైతులు ఏర్పుల సైదులు పాల్గొన్నారు.



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి

• ఎస్పీ రాహుల్‌హెగ్డే

నవతెలంగాణ-చివ్వెంల

మండలపరిధిలోని రాంకోటితండాలో గల చార్లెట్ అనాథపిల్లలహోమ్‌ను ఎస్పీ రాహుల్‌హెగ్డే సోమవారం సందర్శించారు. ఆశ్రమంలో ఉన్న పిల్లల వివరాలు తెలుసుకుని విద్యార్థులకు పరీక్షాసామగ్రి అందించారు.ఆయనకు విద్యార్థులు, ఆశ్రమ నిర్వాహకులు డేవిడ్‌రాజ్, రంగమ్మ, శేఖర్, స్నేహ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిల్లలు ఉన్నతస్థానాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలన్నారు. పిల్లల పట్ల శ్రద్ధతోసేవ చేస్తున్న నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్‌రెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు డేవిడ్‌రాజ్, రంగమ్మ, శేఖర్, స్నేహ, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎర్రజెండా ముద్దుబిడ్డ ఒగ్గు వెంకన్న

నవతెలంగాణ-పెన్‌పహాడ్

నిత్యం ఎర్రజెండా కోసం పరితపించే వ్యక్తి, ఎర్రజెండా ముద్దుబిడ్డ ఒగ్గు వెంకన్న ముద్దుబిడ్డ వెంకన్న అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు.మండలకేంద్రానికి చెందిన శాఖ కార్యదర్శి, మండల కమిటీ సభ్యుడైన వెంకన్న సోమవారం అనారోగ్యంతో మరణించగా ఆయన మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మండల కేంద్రంలో పార్టీ బలోపేతానికి వెంకన్న ఎంతో కష్టపడి పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపులో పాల్గొని, పార్టీకి ఎంతో సేవ చేశారన్నారు.మండలకేంద్రంలో పార్టీ శాఖ కార్యదర్శిగా ఎన్నికై అనునిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నికరంగా నిలబడి పోరాటాలు నడిపిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చినపంగి నర్సయ్య, వీరబోయిన రవి, గ్రామ నాయకులు సైదులు, శంకర్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలి

• కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట

పదవ తరగతి పరీక్షలు రాసే పిల్లలకు ప్రశాంత వాతావరణం కల్పించాలని ,పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు.సోమవారం పట్టణంలోని 60 ఫీట్‌రోడ్డులో గల కాకతీయ హైస్కూల్, వివేకవాణి విద్యా మందిర్ హైస్కూల్‌లో ఉన్న పరీక్షాకేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్‌ఫోన్లను పరీక్షాకేంద్రంలోకి అనుమతి లేదన్నారు. ప్రతి ఒక్కర్ని తనిఖీ చేసిన తర్వాతే లోపలకి పంపాలన్నారు. తెలుగు పరీక్షకు మొత్తం 11943 మంది విద్యార్థులకు గాను 11904 మంది విద్యార్థులు(99శాతం) హాజరయ్యారని 39 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. కాకతీయ హైస్కూల్ నందు 140 విద్యార్థులకుగాను 139 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఒకరు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ సీహెచ్.శ్రీహరి తెలిపారు.అలాగే వివేకవాణి విద్యా మందిర్ హైస్కూల్ నందు 180 మందికి గాను 180 మంది పరీక్షకు హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ రమణారెడ్డి తెలిపారు.పరీక్షాకేంద్రాలలో విద్యుదీకరణ,తాగునీటివసతి, బెంచీల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈఓ శైలజ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూపులు



నవతెలంగాణ-మునగాల

మండలంలోని నారాయణగూడెం గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబం ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.గ్రామానికి చెందిన గడ్డం కోటిలింగం సైదమ్మలది నిరుపేద కుటుంబం 9ఏండ్ల కింద విద్యుదాఘాతంతో తనకున్న పూరిగుడిసె కాలిపోయింది. దీంతో బతుకుభారమై కుటుంబాన్ని పోషించలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో పాటు ఆరోగ్యం సహకరించక తిప్పలు తప్పడం లేదు. గొర్రెల కాపరిగా జీవనం సాగిస్తున్న కోటిలింగం ఇండ్లు పూర్తిగా కాలిపోవడంతో ఇంట్లోని వంటసామగ్రి గొర్రెలు అమ్మగా వచ్చిన నగదు రూ.4లక్షల కాలి బూడిదయ్యాయి.ఇండ్లుకట్టుకుందామని కూడబెట్టిన సొమ్ము అగ్నికి ఆహుతి అయ్యింది.అగ్ని ప్రమాదంలో గుడిసెలో ఉన్న 50 బస్తాల వరిధాన్యంతో పాటు భూమి పట్టాదార్ పాస్‌పుస్తకం, ఆధార్ కార్డులు,బట్టలు పూర్తిగా కాలిపోయాయి.నాటి నుంచి ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నా ఫలితం కరువైంది. తమ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటామని చెప్పిన అధికారులు ప్రజాప్రతినిధులు తనకు కనీస సహాయం కూడా అందించ లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇండ్లు కట్టిస్తామని వాగ్దానాలు చేశారే కానీ అ ప్పటి నుండి పలకరించే నాథుడే లేడని వాపోతున్నారు.ప్రభుత్వం సాయం చేస్తుందని 9 ఏండ్లుగా ఎదురుచూస్తున్న కోటిలింగం దంపతులు అదే స్థలంలో చిన్న తాటాకుల గుడిసె వేసుకొని జీవిస్తున్నారు.వర్షం వస్తే గుడిసెలో ఉండే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రజాపాలన ప్రభుత్వంలోనైనా తనకు ఇండ్లు కట్టిస్తారని ఆశతో ఎదురు చూస్తున్నారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు,అధికారులు చొరవ తీసుకొని తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధిత కుటుంబం కోరుతుంది.

ప్రారంభమైన 'పది' పరీక్షలు



చివ్వెంలలో..

నవతెలంగాణ-చివ్వెంల

పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ఉదయం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలకేంద్రంతో పాటు తిరుమలగిరి(జి)లో పరీక్షాకేంద్రాలు ఏర్పాటు చేశారు.పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థుల సందడి కనిపించింది. మొదటిసారి బోర్డు పరీక్షలు రాయనుండడంతో విద్యార్థుల్లో కొంత ఆందోళన కూడా కనిపించింది. చివ్వెంల జెడ్పీహెచ్ఎస్‌లో 198 మంది పరీక్షలు రాశారు. తిరుమలగిరి(జి)లో 114 మందికిగాను 111 మంది పరీక్షలు రాశారు.ముగ్గురు గైర్హాజరయ్యారైనట్టు ఎంఈఓ గోపాల్‌రావు తెలిపారు. పరీక్షాకేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.



కోదాడలో...

కోదాడరూరల్: పదవ తరగతి తొలి రోజు పరీక్ష తెలుగు ప్రశాంతంగా ముగిసినట్లు మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు.పేర్కొన్నారు. పట్టణంలో మొత్తం 10 పరీక్షాకేంద్రాలు ఉండగా 20261 విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా2255 మంది హాజరు కాగా 6 గురు గైర్హాజరయ్యారు. విద్యార్థులకు పరీక్షాకేంద్రాల ఇతర సమాచారాల నిమిత్తం హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేశామన్నారు.పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు.

అర్వపల్లి :మండలవ్యాప్తంగా పదో తరగతి చదువుతున్న విద్యార్థులు 339 మంది ఉన్నారు. జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో 170 మంది విద్యార్థులకు గాను 169 పరీక్షకు హాజరయ్యారు కేజీబీవీలో 150 మంది విద్యార్థులకు గాను 149 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఇద్దరు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. సీసీలు అధికారులు వెంకట్‌భాస్కర్,సైదులు ఉన్నారు.

రేషన్ డీలర్‌ను విధులలోకి తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని ఎడవల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్‌ను గతంలో విధుల నుండి తొలగించారని, తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సోమవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్‌నాయక్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన పబ్బతి తిరుమలయ్య రేషన్ డీలర్‌గా కొనసాగుతున్నరన్నారు.అతని తొలగించడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని ఆరోపించారు.స్వగ్రామానికి చెందిన డీలర్ అయితే గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటాడని,లబ్ధిదారులకు సమయం దొరికినప్పుడు వెళ్లి సరుకులు తెచ్చుకునేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు.ఆ బాధ్యత ఇన్‌చార్జికి ఇస్తే అతను వచ్చి వెళ్ళేది గ్రామ ప్రజలందరికీ తెలియక రెండు మూడు నెలల నుండి అనేకమంది లబ్ధిదారులు సరుకుల కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే స్పందించి గత డీలర్ తిరుమలయ్యను విధుల్లోకి తీసుకోవాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు ఉన్నారు.



తూతూమంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

• అధికారులకే పరిమితమైన సమావేశం

నవతెలంగాణ-అర్వపల్లి

ప్రతి మూడు నెలలకోసారి మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలికవసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం వచ్చామా వెళ్ళామా అన్నట్టుగా సోమవారం కొనసాగింది. సమావేశం కేవలం అధికారులకే పరిమితమైంది.ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ వేసవిలో గ్రామాల్లో మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.వివిధ శాఖలకు చెందిన అధికారులు వారి వెంట తెచ్చిన సమాచారాన్ని చదివి వినిపించారు.సర్పంచ్ లేకపోవడంతో ప్రజలు ఎవరికి సమస్యల గురించి చెప్పాలో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు.అధికారులు ముందస్తుగా దృష్టి పెట్టుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ కుంట్లసురేందర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ సందీప్‌కుమార్, మండల స్పెషల్ ఆఫీసర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





యువత భవిష్యత్‌పై దృష్టి సారించాలి

• షీటీమ్ ఎస్సై ప్రవీణ్

నవతెలంగాణ-సూర్యాపేట

యువత మంచిప్రవర్తన కలిగి భవిష్యత్‌పై దృష్టి సారించాలని, ఉన్నతస్థాయికి ఎదగాలని షీటీమ్ ఎస్ఐ ప్రవీణ్ కోరారు. సోమవారం స్థానిక షీటీమ్ కార్యాలయంలో ఆకతాయి యువతకు ఆయన కౌన్సెలింగ్ ఇచ్చిన అనంతరం మాట్లాడారు.ఎస్పీ రాహుల్‌హెగ్డే ఆదేశాల మేరకు విద్యానగర్, 60 ఫీట్ల రోడ్డు లో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించామని తెలిపారు.విద్యాసంస్థలు ఉన్న ప్రాంతంలో ద్విచక్రవాహనాలు పెద్దశబ్దాలతో, వేగంగా, అస్తవ్యస్తంగా నడుపుతూ విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేస్తే ఆకతాయిలపై ఈవ్‌టీజింగ్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామన్నారు.



'కాంగ్రెస్‌తోనే జానకినగర్‌తండా అభివృద్ధి'

నవతెలంగాణ-చిలుకూరు

కాంగ్రెస్‌తోనే జానకినగర్‌తండా అభివృద్ధి పథంలో కొనసాగుతున్నదని ఎస్టీసెల్ జిల్లా నాయకులు బట్టు అమ్రునాయక్ అన్నారు.సోమవారం మండలంలోని జానకి నగర్‌తండా గ్రామంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి నిధులనుండి రూ.13.20లక్షల పనులను ప్రారంభించి మాట్లాడారు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు,డ్రయినేజీ నిర్మాణానికి రూ.3 లక్షలు ,పాఠశాలలో వంటగది నిర్మాణానికి రూ.3లక్షలు, జానకినగర్‌తండాలో నీటిఎద్దడినివారణకు బోరేసేందుకు రూ.2.5లక్షలు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు.గ్రామంలో డ్రయినేజీ సమస్య విపరీతంగా ఉండడంతో రూ.25లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లూరి భ్రమరాచారి, బట్టుశ్యామ్, బారమావత్ రాజేష్, బాణావత్‌రవి, బట్టురాఘవేంద్రరావు,నరేంద్రాచారి,పవన్,డి.తులసి పాల్గొన్నారు.



ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలవ్యాప్తంగా రహదారులు ప్రమాదఘంటికలు మోగిస్తూ... ప్రమాదాలతో రక్తమోడుతున్నాయి.మండలంలో ఉన్న ప్రధాన రహదారిపై అనేక ములమలుపులు, ప్రమాదాలు జరుగు స్థలాలు ఉన్నాయి వీటితో ఇటీవల సింగారెడ్డిపాలెం గ్రామశివారులో ప్రభుత్వ ఉపాధ్యాయుడు దూపహాడ్ సమీపంలో మేడారం గ్రామానికి చెందిన యువకుడు మృతి చెందారు.ఈ విధంగా నిత్యం మూలమలుపులలో వందల మంది ఏదో ఒక ప్రమాదాలతో ప్రాణాలు వదిలిన దాఖలాలు ఉన్నాయి.విషయము గమనించిన ఎస్ఐ పెరిక రవీందర్ మూలమలుపులలో వేగ నియంత్రీకరణ ఉన్నచోట ప్రమాద హెచ్చరిక బోర్డులను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగంతో వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా బైక్ నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.అందరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



'మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలి'

నవతెలంగాణ-కోదాడరూరల్

మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలని మాజీ సర్పంచ్ పార సీతయ్య అన్నారు. సోమవారం పట్టణంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ జబ్బార్‌ను రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ వైస్‌చైర్మెన్‌గా నియమించిన సందర్భంగా వారి నివాసంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలు వాలతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బాల్‌రెడ్డి పాలూరి, సత్యనారాయణ, సైదానాయక్, వెంకట్రావు, యాకుబ్, చింతలపాటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మోసపూరిత కాల్స్, మెసేజీల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అనుమానిత వ్యక్తుల నుంచి వచ్చే మోసపూరిత కాల్స్, మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ పి.రవీందర్ అన్నారు.మండలపరిధిలోని దూపహాడ్ గ్రామంలో ఆదివారం రాత్రి గ్రామస్తులకు సైబర్‌నేరాల పట్ల అవగాహన కల్పించారు.అనుమానాస్పద వ్యక్తులు గ్రామాలలో సంచరిస్తే పోలీసు వారికి సమాచారమివ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గోపగాని సాయిలు, జడ వీరయ్య, యరకల రామయ్య, రామనర్సయ్య, సక్రు, గుంజ వేణు, సందీప్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ప్రభుత్వ అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, సెలవు పెట్టకుండా తన సొంత పనుల మీద వేరే గ్రామానికి వెళ్లిన అంగన్వాడీ టీచర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండలంలోని కోతులాపురం గ్రామానికి చెందిన గ్రామస్తులు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 12 రోజులుగా అంగన్వాడీ సెంటర్‌కు రాకుండా వేరే గ్రామానికి వెళ్లినట్లు గ్రామస్తులు కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటీవల తాము సూపర్వైజర్‌కు సమాచారాన్ని ఇవ్వడంతో సంబంధిత సూపర్వైజర్ విచారణ చేపట్టిందన్నారు. అంగన్వాడి కేంద్రంలో ఉండవలసిన అటెండెన్సర్ రిజిస్టర్ తన ఇంట్లో పెట్టుకుని వెళ్లిపోయిందని, అందులో పని చేసే ఆయా సెంటర్‌ను ఇష్టం వచ్చినప్పుడు తెరవడం మూసి వేయడం చేస్తుందని అంగన్వాడీ టీచర్‌పై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వారిలో గ్రామస్తులు కురుమిద్ద గోపాలు, నకిరేకంటి సందీప్, గడ్డం రాములు, కురుమిద్ద సుధాకర్, పొట్ట మహేష్ తదితరులు ఉన్నారు.

టెన్త్ విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని నాగినేనిపల్లికి చెందిన పదవ తరగతి విద్యార్థులకు మాజీ సర్పంచ్ బీరప్ప, సర్పంచ్ బట్కిరి బీరప్ప ఉచితంగా రవాణా సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు రవాణా సౌకర్యం ఇబ్బంది ఉండడంతో విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ప్రతి సంవత్సరం ఆటోలు ఏర్పాటు చేస్తున్నానని బీరప్ప తెలిపారు. పరీక్షలు బాగా రాసి జిల్లాలో మొదటి ర్యాంకు రావాలని తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు.

వైభవంగా వెంకటేశ్వరుని కల్యాణం

- 168 రకాలతో దేశంలో మొదటిసారిగా యజ్ఞశాల



నవతెలంగాణ-ఆలేరు/రాజాపేట

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని రేణిగుంట గ్రామంలో సంకల్ప సిద్ధి వెంకటేశ్వరుని కల్యాణం భూదేవి శ్రీదేవిలతో అంగరంగ వైభవంగా సోమవారం 10 గంటలకు 50 మంది వేద పండితుల మంత్రోచ్చారణలతో వేలాది మంది భక్తుల సమక్షంలో ఘనంగా జరిగింది. సోమవారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవతో మొదలైన కల్యాణ మహోత్సవం, స్వామివారి పాలాభిషేకం పూలమాల అలంకరణ భక్తిశ్రద్ధలతో స్వామి వారిని పెళ్లి కొడుకుగా ముస్తాబు చేయడం, భక్తులు ఆనంద ఉత్సవంతో పాల్గొన్నారు. స్వామి వారి కల్యాణ మహోత్సవంలో వంద మందికి పైగా జంటలు పాల్గొన్నారు. మాసంలో పాల్గొన్న వేదపండితులు బిక్కవోలు కేశవాచార్యులు భక్తుల నిర్దేశించి మాట్లాడుతూ తమ వంశానికి చెందినవారు 8 తరాలుగా విగ్ర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొంటున్నామని చెప్పారు. 50 మంది వేద పండితుల సాక్షిగా జరిగిన ఈ కళ్యాణం ప్రాణ ప్రతిష్ట చేసిన సమయం తిరుమల తిరుపతి ప్రధాన ఆచార్యులు వేణుగోపాల దీక్షితుల చేతుల మీదుగా జరిగిన ఈ ప్రాణ ప్రతిష్ట వేల సంవత్సరాలు విరాజిల్లుతుందని అన్నారు 168 రాకలతో(స్తంభాలతో యజ్ఞశాల) నిర్మించిన యాజ్ఞశాల దేశంలోనే మొదటిదని వేణుగోపాల దీక్షితులు కొనియాడారు ఇప్పటివరకు తిరుమల తిరుపతి దేవస్థానం తో పాటు దేశంలో మరెక్కడా జరగని విధంగా నాబుతే నా భవిష్యత్‌ల ఈ కార్యక్రమం నా దృష్టిలో నిలిచిపోయిందన్నారు, కార్యక్రమంలో భాగంగా శ్రీబు నీల సమేత ఆశీర్వచనం భక్తుల శేష వస్తువుల పంపిణీ తీర్థ ప్రసాద వితరణ జరిగింది, నేటినుండి ఈ గుడిలో క్రైమ్ కరీంములు రోజు నిత్యం జరుగుతాయని తెలిపారు. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం జరిపించామన్నారు. స్వామి వారి కల్యాణ సందర్భంగా నూట యాభై కేజీల నెయ్యితో 27 హెూమ గుండాలతో యాజ్ఞ కార్యక్రమం జరపడం



తనకు సంతోషాన్ని ఇచ్చిందని చెప్పారు, ఈ దేవాలయం తెలంగాణ తోపాటు భారతదేశ ప్రజల అందరిది అని భక్తులు దర్శించుకుని తమ కోరికలునెరవేర్చుకుంటే నాకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంతోషాన్ని మిగులుస్తుందన్నారు.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు..



ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ సభ్యులు డప్పు చప్పులతో వేదమంత్రోచ్చారణలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ట్రస్ట్ సభ్యులు శ్రీ స్వామివారి నమూనా విగ్రహాన్ని అందజేసి సత్కరించారు. బీర్ల ఐలయ్య వెంట ఆలయ ట్రస్ట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహేందర్ గౌడ్, పెంటయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి రాజిరెడ్డి, ఎంపీపీ గోపగోని బాలమణి యాదగిరి, ఎంపీటీసీ బొద్దుల మౌనిక నగేష్, ఇంజ నరేష్, రాంజీ నాయక్, విట్టల్ నాయక్, ఐరేనినవీన్ కుమార్, రైతు బంధు అధ్యక్షులు గౌడ్ లక్ష్మణ, రాపోలు లక్ష్మారెడ్డి, గౌర బక్కయ్య, సత్యనారాయణ,భూపతి యాదగిరి, జూకంటి వీరయ్య, అంకత బాలయ్య, కేదారి గౌడ్, సురేందర్, శ్రీకాంత్, బల్ల యాదేశ్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత ప్రత్యేక పూజలు

స్వామివారిని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదం అందజేయగా, ఆలయ ట్రస్ట్ మహిళా కుటుంబ సభ్యులు గొంగిడి సునీతను శ్రీ స్వామివారి విగ్రహ నమూనా తో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కడవరకూ సిద్ధాంతానికి కట్టుబడిన నాయకుడు

నవతెలంగాణ-రామన్నపేట



కడవరకూ నమ్మిన మార్కిస్టు సిద్ధాంతానికి కట్టుబడిన నికార్సైన కమ్యూనిస్టు నాయకుడు మునుకుంట్ల ఎల్లయ్య అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు గాదె నరేందర్, వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్ అన్నారు. సోమవారం పార్టీ సీనియర్ నాయకులు మునుకుంట్ల ఎల్లయ్య మూడవ వర్ధంతి పట్టణ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ప్రజానాట్యమండలి కళాకారులు పాటలు పాడి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటి సభ్యులు కందుల హనుమంతు, బావండ్లపల్లి బాలరాజు, కల్లూరి నగేష్, వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, నాయకులు గొరిగె సోములు, బావండ్లపల్లి సత్యం, పిఎన్ఎం నాయకులు ముత్యాలు, మునికుంట్ల లేనిన్, గంజి అశోక్, రాసాల రమేష్, వెంకట్ రెడ్డి, అనిత, రూప తదితరులు పాల్గొన్నారు.

సరైన వేలంపాట రాని తైబజార్

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతి గురువారపు సంత వేలం సోమవారం గాంధీ చౌరస్తాలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి నిర్వహించారు. ఆరుగురు పాటా దారులు వెలంలో పాల్గొన్నారు. పుల్లంగారి శ్రీకాంత్ అధికంగా 80 వేల రూపాయలు వేలం వేశాడు. సిరిపంగ కుమార్ 78000, ఎర్ర గోకుల రాజు 70,000, కోయ రమేష్ 65,000, బచ్చలి సత్యం 62,000, చింతం వేణు ప్రసాద్ 20,000 వేలం పాల్గొన్నారు. ఇప్పటికీ రెండు సార్లు సంత వేలం నిర్వహించినా సరియైన ధర రానందున పై అధికారులకు నివేదిక ఇస్తామని మండల పంచాయితీ అధికారి తెలియజేశారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మోత్కూర్

10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్షలో ఎలాంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వకుండా అధికారులు నిత్యం పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఇంజ ప్రశాంత్, మహేష్, క్రాంతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలెవరూ అధైర్యపడొద్దు

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-రామన్నపేట



బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలెవరూ అధైర్య పడొద్దని, ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన దగ్గర నుండి నేటి వరకు పరిపాలనను గాలికి వదిలేసి ప్రజలను ఇబ్బందులపాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, ఎంపీపీ కన్నబోయిన జ్యోతి, పిఎసిఎస్ చైర్మన్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, గొరిగి నరసింహ, దోమల సతీష్, గాదే పారిజాత, ఎండి ఆమేర్, నాయకులు బందెల రాములు, మాజీ ఎంపిటిసిలు సాల్వేర్ అశోక్, పున్న వెంకటేశం, కంభంపాటి శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి, నీల దయాకర్, బత్తుల వెంకటేశం, అప్పం లక్ష్మీనర్సు, కూనూరు ముత్తయ్య, ఎండి ఇనాయత్ బెగ్, జాడ సంతోష్, మిర్యాల మల్లేశం, బొడ్డుఆల్లయ్య, సల్ల సత్య ప్రకాష్, బత్తిని మహేష్, ముక్కామల నరేందర్, కోళ్ల కిషన్, ఆవుల నరేందర్, నోముల శంకర్, ఆవుల శ్రీధర్, జాల అమరేందర్ రెడ్డి, బండ శ్రీనివాస్ రెడ్డి, గర్దాస్ విక్రమ్, వర్కాల మొగులయ్య, బొల్లం సతీష్, గంగుల రాఘవరెడ్డి, బొజ్జ కోటమ్మ పాల్గొన్నారు.

గాయపడిన మహిళను ఆసుపత్రికి తరలింపు

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని రేణికుంట రెవెన్యూ పరిధిలో ఆదివారం శంకల్పసిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహెూత్సవం, ఉస్తవాలు కార్యక్రమంలో భాగంగా రేణికుంట గ్రామానికి చెందిన ధారా లక్ష్మి మహిళ గుడిలోనికి పోతున్న సమయంలో మెట్లపై పడిపోయి తలకు, చేతికి గాయం కాగా అక్కడే ఉన్న రాజాపేట మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ గౌటే లక్ష్మణ్ ఆమెను తీసుకొని పక్కనే ఉన్న పీహెచ్‌సి క్యాంప్ శిబిరం దగ్గరకు తీసుకపోయారు. గాయాలకు తాత్కాలిక చికిత్స నిర్వహించి తన కారులో హాస్పిటల్ కు తరలించి వైద్య సేవలు అందించారు. ఆయన వెంట మేడిశెట్టి సురేష్ నరిశెట్టి కనకయ్య తదితరులున్నారు. డాక్టర్ సుప్రియ వైద్య పరీక్షలు నిర్వహించి, సెలైన్ బాటిల్ ఎక్కించి అవసరమైన మందులను లక్ష్మికి అందజేశారు.

మూసీ నదీ కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు

నవతెలంగాణ-మోత్కూర్



మూసీనదీ కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. మూసీనది కాలుష్య నివారణ సమస్యలపై, రాష్ట్ర సదస్సు సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైద్రాబాద్‌లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా మోత్కూరు మండలం నుండి సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ఆ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. బీమాలింగం కాల్వ ద్వారా, వెల్వర్తి, పల్లేర్ల, కూరెళ్ళ, పాలడుగు, దత్తప్పగూడెం, పొడిచేడు గ్రామాలకు వరకు ముషి కలుషిత నీరు వస్తుందని, తెలిపారు.మూసీనీరులో వ్యర్థల, కలుషితం కారణంగా, పండించిన పంటలు, చెరువులో చేపలు, ప్రశుగ్రాసం, త్రాగునీరు, లాంటివి అనేకం కాలకూట విషంగా మారుతున్నాయని అన్నారు. భూగర్భ జలాలు కలుషితం కారణంగా ప్రజలు అనారోగ్యం పాలై, అనేక రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం మూసీ కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. బస్వాపురం ప్రాజెక్ట్ ద్వార పైల్వాన్ పురం చేర్వును మినీ రిజర్వాయర్ గా చేసి, వెల్వర్తి, పల్లెర్ల, కూరెళ్ల, పాలడుగు చెర్లకు గోదావరి జలాలను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు

నవతెలంగాణ-రాజపేట



మండలంలోని రేణికుంట గ్రామ రెవెన్యూ పరిధిలో సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయ పూర్ణ ప్రతిష్ట కార్యక్రమాల సందర్భంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. సోమవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని కొనసాగించారు. మూడు రోజులపాటు భక్తుల కోసం ఈ శిబిరం కొనసాగించినట్లు వైద్యాధికారిని సుప్రియ తెలిపారు. ఆలయ ట్రస్ట్ ఈ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక గుడారం ఏర్పాటు చేశారు. వేసవి ఎండలు, డీహైడ్రేషన్ కాకుండా అవసరమయ్యే ఓఆర్ఎస్ ప్యాకెట్లు, భక్తులకు అవసరమయ్యే మందు గోళీలు, టానిక్ లను అందజేస్తున్నారు. అవసరమైన సలహాలు సూచనలు ఇసున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ సుప్రియ, సూపరిండెంట్ జయశ్రీ, హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, ఏఎన్ఎం ఊర్మిళ కవిత ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు. క్యాంపు ఏర్పాటు చేయడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తూశాఖ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెబుతూ, ట్రస్ట్ సభ్యులను అభినందించారు. వైద్య శిబిరం ఏర్పాట్లు పట్ల రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మోత్కూరు

ఇటీవల రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమించబడ్డ నాగారి గారి ప్రీతంను సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మోత్కూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు ప్రీతంను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి, జిల్లా యూత్ వింగ్ శ్రీకాంత్ గౌడ్, అడ్వకేట్ పర్రెపాటి యుగంధర్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కారుపోతుల వెంకన్న, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కొనతం నరేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు నాగేష్, పట్టూరి అంజయ్య, బద్దం నాగార్జున్ రెడ్డి, మూల నరసింహ, రాంపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, డీసీపీ

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే, డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్ర యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని, యాదగిరిపల్లి లోని జిల్లా పరిషత్ హైస్కూలు పరీక్షా కేంద్రాలలో పరీక్షల నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి జిల్లాలోని 51 పరీక్షా కేంద్రాలలో 9159 మంది విద్యార్థులకు గాను 9134 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, 25 మంది గైరుహాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి సోమవారం తెలిపారు.

కోమటిరెడ్డి బ్రదర్స్‌కి సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిలను హైదరాబాదులో వారి నివాసాల వద్ద శాలువాతో ఘనంగా సన్మానించారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతుల ఎల్లారెడ్డి, నల్ల వెంకట్ రెడ్డి, మంగారెడ్డి, గాదె సోమిరెడ్డి, జాలపు వనజ రామ్ రెడ్డి, రెడ్డి సావిత్రమ్మ, ఏనుగు అంజిరెడ్డి, వెంకట్ రెడ్డితో పాటు ఆ సంఘం జిల్లా బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మైసయ్య వర్ధంతి సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ మొరిగాడి మైసయ్య 12వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరుతూ ఆలేరు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వద్ద సీపీఐ(ఎంఎల్) నాయకులు సోమవారం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతు-కూలీ సంఘం రాష్ట్ర నాయకుడు బొమ్మకంటి సిద్దిరాజు మాట్లాడారు. అమరవీరుల ఉద్యమ స్పూర్తిని నెమరు వేసుకోవడానికి ఆలేరు మండలంలోని టీఎన్జీవో భవన్లో 12వ వర్ధంతి సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, శ్రీశైలం, చందర్ పాల్గొన్నారు.

విద్యార్థికి తృటిలో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో విద్యార్థులు సెంటర్లలో ఉన్నత పాఠశాలకు బిల్డింగ్‌పై ఉన్న గదిలో తన నంబర్ ఉందని తెలిసి బిల్డింగ్‌పైకి వెళుతుండగా మున్సిపల్ పురపాలక కేంద్రంలో గౌతమి స్కూల్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థి మనోజ్ఞ మూడు కోతులు ఒక్కసారిగా చుట్టుముట్టి కరవడానికి ప్రయత్నించగా ఏమి తోయలేని స్థితిలో మనోజ్ఞ బిల్డింగ్‌పై నుంచి ఒక్కసారిగా కిందికి దూకింది. అదృష్టవశాత్తు ఎలాంటి గాయాలు కాకపోవడంతో బాలికకు పెను ప్రమాదం తప్పింది. వెంటనే సిబ్బంది పోలీసులు చేరుకొని కోతులను తరిమికొట్టారు. వెంటనే విద్యార్థిని ప్రభుత్వ డాక్టర్లు వచ్చి అమ్మాయిని పరిశీలించి పరీక్ష కోసం తరగతి గదిలోకి పంపించారు.

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పట్టణంలో సోమవారం పదవ తరగతి తెలుగు పరీక్ష అన్ని పరీక్ష కేంద్రాలలో ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాధికారి జంగిటి కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలేరు మండలంలోని విద్యార్థులకు మొత్తం మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. తెలుగు పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలు పరీక్ష కేంద్రాల వారీగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరులో 240 మంది విద్యార్థులకు 240 మంది విద్యార్థులు హాజరైనారు. జేఎంజే హైస్కూల్ ఆలేరులో 239 మంది విద్యార్థులకు 239 మంది విద్యార్థులు హాజరైనారు. శ్రీ రామకృష్ణ విద్యాలయం ఆలేరులో 192 మంది విద్యార్థులకు 189 మంది విద్యార్థులు హాజరైనారు, ముగ్గురు గైర్హాజరు అయ్యారు.

సుభాష్ నగర్‌లో పేరుకుపోయిన చెత్త

నవతెలంగాణ-ఆలేరు టౌన్



పట్టణంలోని సుభాష్ నగర్‌లోని వీధులలో చెత్త పేరుకు పోయింది. చెత్త పేరుకుపోవడంతో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని యాదాద్రి భువనగిరి జిల్లా ఆల్ పెన్షనర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు సోమవారం తెలిపారు. పురపాలక శాఖ అధికారులు, పారిశుధ్య కార్మికులచే సకాలంలో చెత్త తొలగించి పరిసర పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలని కోరారు.

డిజాస్టర్ మేనేజ్‌మెంట్ పై సమాచారం అందించాలి

- కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా డిజాస్టర్ మేనేజిమెంట్ పై ఈనెల చివరిలోగా సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే సంబంధిత శాఖల అధికారులకు తెలిపారు.సోమవారం నా కలెక్టరేటు సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర విపత్తుల సంస్థ, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జాతీయ విపత్తుల మేనేజిమెంట్ పై తీసుకోవలసిన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ.. జాతీయ విపత్తులు ఏర్పడినప్పుడు ఎదుర్కొనే విధానాలపై జిల్లా విపత్తుల మేనేజిమెంట్ యాక్ట్ 2005, తెలంగాణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రణాళిక ప్రకారం జిల్లా స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖలు సమగ్ర సమాచారం ఈనెల చివరిలోపు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు



కలెక్టరు పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు గంగాధర్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, స్టేట్ డిజాస్టర్ మేనేజిమెంట్ కోఆర్డినేటరు గౌతమ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో నార్మల్ డెలివరీలకోసం కృషి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు నార్మల్ డెలివరీ జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని డాక్టర్ స్వప్న సోమవారం తెలిపారు. నవతెలంగాణతో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో నే గర్భవతులు ప్రసవించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొదటి కాన్పు వారికి నార్మల్ డెలివరీ కొరకు ప్రయత్నిస్తామన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లోనే ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. పేషెంట్‌కు నార్మల్ డెలివరీ కొరకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు, ఎక్సైజ్ ,డైట్ వ్యాయామం తో పాటు బలమైన ఆహారం తీసుకునేలా సూచనలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలు గర్భవతులకు పలు సూచనలు ఎప్పటికప్పుడు చేస్తున్నారన్నారు. రక్తహీనత నివారణ కొరకు ఐరన్, డివాంటింగ్ టాబ్లెట్లు, పౌష్టికాహారం ఆకుకూరలు, బెల్లం ఖర్జూర వంటి బలమైన ఆహారం తీసుకోవాలన్నారు. ప్రత్యేకంగా కండిషన్లో ఉన్న వారికి బెడ్ రెస్ట్ అవసరమని, మిగిలిన వారు నార్మల్ యాక్టివిటీస్ చేసుకోవచ్చని ప్రసవంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నర్మల్ డెలివరీ కొరకు మానసికంగా సిద్ధంగా ఉండాలన్నారు. మంచినిద్ర అవసరం అన్నారు. గర్భవతికి పౌష్టికాహారం అందించడంతోపాటు, ప్రేమగా చూసుకోవాలని, సంతోషకరమైన వాతావరణంలో ఉండేలా చూడాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులకు ఉంటుందన్నారు. ఆందోళనలో ఉన్నవారికి సైకియాట్రిస్టుతో సూచనలు, మెడిటేషన్ ఇప్పిస్తామన్నారు. మానసిక ఆందోళన కారణంగా, ఇమ్యూనిటీ లెవెల్ తగ్గిపోయి, నెలలు నిండకుండానే బిడ్డకు జన్మనిచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఆ కారణంగా శిశువు ఉమ్మనీరు మింగడం, ఇతర అనారోగ్య పరిస్థితులకు దారితీస్తుంది అన్నారు.

ప్రయివేటు కళాశాలల సమస్యలను పరిష్కరించాలి

- ప్రయివేటు డిగ్రీ, పీజీ కళాశాలల రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



తెలంగాణ ప్రయివేటు డిగ్రీ అండ్ పీజీ కళాశాలల సమస్యలు పరిష్కరించాలనిప్రయివేటు డిగ్రీ, పీజీ కళాశాలల రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఆ సంఘ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా జాగృతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బొజ్జ సూర్యనారాయణరెడ్డి సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రయివేటు, డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి వెంటనే పరిష్కారం అయ్యేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రయివేట్ డిగ్రీ, పిజి కళాశాలల డాక్టర్ బి సూర్యనారాయణరెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తం గా కళాశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటు న్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి త్వరలో అవి పరిష్కారమ య్యేలా తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

గిరిజన కార్పొరేషన్ చైర్మెన్‌కు సన్మానం



నవతెలంగాణ-రాజాపేట

యాదాద్రి భువనగిరి జిల్లా గిరిజన కాంగ్రెస్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో.. తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆదివాసి రాష్ట్ర అధ్యక్షులు తేజావత్ బెల్లయ్య నాయక్ గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్స్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియకమైన సందర్భంగా తన నివాసంలో ఘనంగ సన్మానించారు. యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ఎస్టీ సెల్ అధ్యక్షులు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలిచి. దేశ భావి ప్రధాని రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో కాశీ నుండి కన్యాకుమారి వారకు తన వెంట ఉండి యత్రని విజయవంతం చేయడంలో తను ఎంతో కృషి చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఈ పదవీ నియమించిందని, తెలంగాణ గిరిజన పక్షాన సి.యం రేవంత్ రెడ్డి కి , మంత్రి వర్గానికి, ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆదివాసి గిరిజన సెక్రటరీ రాజు నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు . మాన్య నాయక్ క్రాంతి నాయక్ , పాట్టు నాయక్., నరసింహ నాయక్, రాజేందర్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | మార్చి 19, 2024 | www.navatelangana.com

నాసిరకం పనులపై విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-నకిరేకల్



పట్టణంలో రూ.32 కోట్లతో చేపట్టిన ప్రభుత్వ హాస్పిటల్ నిర్మాణం విషయంలో జరుగుతున్న నాసిరకం పనులపై విచారణ జరిపించాలని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు అంబటి చిరంజీవి కోరారు. సోమవారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవన్ లో ఆ పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి పేదల ఆరోగ్యం కోసం హాస్పిటల్ నిర్మిస్తుంటే కాంట్రాక్టర్ నాసిరకం సిమెంట్, ఐరన్ తో నిర్మిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడోజు వెంకటేశ్వర్లు, బండారు వెంకన్న,పిట్టల అనిల్, సైదులు, సోమన్న పాల్గొన్నారు.

వర్కర్ల నియామకంలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలి

- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాలో బిసి సంక్షేమ హాస్టల్ వర్కర్ల నియామకంలో జరిగిన అవీనితి, అక్రమాల పై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ లు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా నియామకం చేపట్టారని, నిరుపేద కుటుంబాల దగ్గర లక్షలు రూపాయలు వసూలు చేసిన ఏబిసిడబ్ల్యూఓ ను తక్షణమే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

బ్యాంకర్లు అనుమానాస్పద లావాదేవీలపై సమాచారం అందించాలి

- సంబంధిత శాఖలు అప్రమత్తంగా వ్యవహరించాలి
- కలెక్టర్ హరిచందన దాసరి
- ఫోన్ పే, గూగుల్ పే పై కూడా దృష్టి సారించాలి
- ఎస్పీ చందనా దీప్తి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బ్యాంకర్లు అనుమానాస్పద లావాదేవీలపై జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీకి సమాచారం అందించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఎన్నికల వ్యయనిర్వహణలో భాగంగా ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీ సమావేశంలో ఆమె బ్యాంకర్లతో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా నగదు తో పాటు, ఆభరణాలు, వస్తువులను పంపిణీ చేసేందుకు అవకాశం ఉందని, వీటన్నింటి పై గట్టి నిఘా ఉంటుందని తెలిపారు. ప్రత్యేకించి బ్యాంకుల ద్వారా నిర్వ హించే అనుమానాస్పద లావదేవీలపై బ్యాంకర్లు దృష్టి సారించి వివరాలను తక్షణమే పోలీస్ లేదా జిల్లాస్థాయి కమిటీ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ బ్యాంకర్లు అనుమానాస్పద లావాదేవీలతోపాటు, గూగుల్ పే, ఫోన్ పే నుండి ఎక్కువ మందికి మొత్తాన్ని పంపించినప్పుడు, అదేవిధంగా ఏదైనా షాపులకు ఎక్కువ మొత్తంలో కూపన్లవంటివి ఇవ్వడం చేసినప్పుడు వాటిపై కూడా దృష్టి సారించాలని అన్నారు. ఎక్కడైనా నగదు, మద్యం వంటివి పంపిణీ చేస్తున్నప్పుడు ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి,వివిఎస్టి బృందాలకు ఫోన్ కాల్ వస్తే తక్షణమే స్పందించాలని కోరారు. అంతకుముందు జెడ్పీ సీఈఓ , జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీ నోడల్ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి జిల్లాస్థాయి లో నగదు,ఆభరణాలు సీజ్ చేయడం, విడుదల చేసే అంశాలపై వివరించారు. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచందర్, అదనపు ఎస్పీ రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ రెవెన్యూ సర్వే నెంబర్ 106, 273లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ రెండు సర్వేనెంబర్లలో ఉన్నటువంటి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ధరణి వచ్చినప్పటి నుంచి రెండు సర్వే నెంబర్లు నిషేధిత జాబితాలో ఉండటం అదేవిధంగా జిల్లా సరిహద్దు సమస్య ఫారెస్ట్ సరిహద్దు సమస్యల వల్ల పట్టా కలిగినటువంటి రైతులు చాలా ఇబ్బందులు సమస్యలు ఎదుర్కొనవలసి వస్తుందన్నారు. పట్టా కలిగి ఉన్నప్పటికీ ఫారెస్ట్ అధికారులు ఇనుప కంచె,ఫెన్సింగ్ వేయడం గోతులు తీయడం లాంటివి చేస్తున్నారని కలెక్టర్‌కు వివరించారు. రైతులను వాళ్ళ భూమిలోనికి రానివ్వడం లేదని అదేవిధంగా 273 సర్వే నెంబర్‌కు సంబంధించి ధరణి పాస్ పుస్తకాలు ఇంతవరకు రాలేదని చాలామంది రైతులు బ్యాంకు రుణాల కోసం, ఇతర అవసరాల కోసం అమ్ముకోవడానికి కూడా చాలా ఇబ్బందులు పడవలసి వస్తుందని తక్షణమే రెవెన్యూ అధికారులు చొరవ చూపి రెండు సర్వే నెంబర్లలలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశరు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు ఉప్పు కృష్ణ, గడగొట్టి మధు యాదవ్ పాల్గొన్నారు.

ఎరుకల నాంచారమ్మ రాష్ట్ర ఉత్సవ కమిటీ ఛైర్మెన్‌గా సురేష్

నవతెలంగాణ-భువనగిరి



తెలంగాణ ఎరుకల సంఘం (కుర్రు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తమ ఆరాధ్య దైవమైన ఎరుకల నాంచారమ్మ తల్లి జాతర నిర్వహించుట గురించి పిలాయిపల్లి గ్రామంలో రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీ పిల్లాయిపల్లి గ్రామ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. వచ్చే మే నెలలో 21, 22, 23 తేదీలలో జాతర జరుపుటకు ఉత్సవ కమిటీని నిర్ణయించింది. ఈ ఉత్సవ కమిటీ తెలంగాణ ఎరుకల సంఘం (కుర్రు)రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఎరుకల నాంచారమ్మ గుడి నిర్మాణ కమిటీ శాశ్వత చైర్మన్ కుతాడి రాములన్న ఆదేశాల మేరకు ఈ యొక్క ఉత్సవ కమిటీ నిర్ణయించారు. నాంచారమ్మ ఉత్సవ కమిటీ చైర్మెన్‌గా భువనగిరికి చెందిన కుతాడు సురేష్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా కుతాటి మహేష్, వైస్ చైర్మన్లుగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ మధలపురం గోపాల్, దేవరాయ కుమార్, కుతాడి యాదగిరి, కుతాటి భాస్కర్,రుద్రాక్ష నరసింహ, రాయపురం వెంకటేశ్వర్లు, అంగడి లక్ష్మీనారాయణ, అంగడి నారాయణ, బిక్షపతి, రుద్రాక్ష వెంకన్న, నల్గొండ వీరన్న కోశాధికారిగా కుతాటి యాదగిరి, కార్యదర్శులుగా కుతాడి నందం, కుతాడి బాలరాజ్, కుతాడి అంజన్ కుమార్, దేవరాయ సుధాకర్, మానుపాటి సంపత్, డైరెక్టర్లుగా కుతాడి అంజయ్య, కుతడి ముత్యాలు, కెంసారం నాగరాజు, పుడుత సాలయ్య, బిజిలి సంపత్, అంగడి దినేష్‌లను ఎన్నుకున్నారు.

తిరుమలగిరి మున్సిపల్‌చైర్‌పర్సన్ పదవికి రజిని రాజీనామా

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ సోమవారం తన పదవితో పాటు ఐదవ వార్డు కౌన్సిలర్ పదవికి కూడా రాజీనామా చేశారు.రాజీనామా లేఖను కలెక్టర్ వెంకట్రావుకు పంపారు.కాగా మున్సిపల్ చైర్‌పర్సన్,వైస్‌చైర్మెన్లకు బీఆర్ఎస్ కౌన్సిలర్లు,కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లు అవిశ్వాసం కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయగా ఆయన ఈనెల 20వ తేదీన అవిశ్వాస తీర్మానం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్, కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయడం మున్సిపాలిటీలో చర్చనీయాంశంగా మారింది.

ఇంటిగ్రేటెడ్ కంట్రోల్‌రూమ్ ప్రారంభం

- వివిధ సమస్యల సత్వర పరిష్కారం
- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూంను ప్రారంభించామని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ బీఎస్. లత, సీఈఓ అప్పారావుతో కలిసి ఎలక్షన్ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సెల్ నందు సి.విజిల్, 1950 కాల్ సెంటర్, సువిధ పర్మిషన్స్, ఎన్‌జీఆర్‌పీఎస్ పోర్టల్ అలాగే పీడబ్ల్యూడి సాక్షమ్‌యాప్ అందుబాటులో ఉంటాయన్నారు.జిల్లా ప్రజలు లోకసభ ఎన్నికల్లో పలు సమస్యలు జరిగే సంఘటనలపై సత్వరమే పరిష్కార దిశగా సంబంధిత యాప్‌ను అందుబాటులో ఉంచామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంట్రోల్ రూమ్ నందు సిబ్బందికి విడతల వారీగా విధులు కేటాయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ సుదర్శన్‌రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, ఈడీఎం గఫార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గగన్ హాస్పిటల్‌లో మోకాలు మార్పిడి చికిత్స



నవతెలంగాణ-చండూరు

స్థానిక గగన్ హాస్పిటల్ వైద్య బృందం మొట్ట మొదటి సారిగా ఎ పట్టణం లో ఓ మహిళకు మోకాలు మార్పిడి చికిత్స విజయవంతంగా చేశారు. గగన్ మల్టీ స్పెషాలిటీ వైద్యులు, డాక్టర్ టి మల్లికార్జున్ , ఆర్థోపెడిక్ డాక్టర్ ఉమామహేశ్వర్ , ఆర్థోపెడిక్ డాక్టర్ నవీన్ కుమార్ అతి తక్కువ ఖర్చుతో మోకాలు మార్పిడి ఆపరేషన్ విజయవంతంగా చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జున్ మాట్లాడుతూ మోకాళ్ళ నొప్పులతో ఉన్నటువంటి వారికి ఈ ఆపరేషన్ చాలా ఉపశమనం కలిగిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు కూడా ఈ ఆపరేషన్ వైద్యం అందించాలని, చండూరులో అందుబాటులో ఉంచామని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఎలక్టోరల్ బాండ్ల వివరాలు వెంటనే ఇవ్వాలి



- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ-దామరచర్ల

సుప్రీంకోర్టు ఆదేశం మేరకు ఎలక్ట్రోరల్ బాండ్ల వివరాలను వెంటనే ఇవ్వాలని వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎలక్ట్రోరల్ ఎన్నికల బాండ్ల వివరాలు సుప్రీంకోర్టుకు సమర్పించాలని ఎస్‌బీఐని ఆదేశించింది కానీ బీజేపీ ఒత్తిడితో ఇప్పటివరకు బాండ్ల వివరాలు సుప్రీంకోర్టు కు సమర్పించకపోవడం చూస్తుంటే ఎంత నిర్లక్ష్యంగా ఉన్నదో స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను సైతం ఎస్‌బీఐ బేఖాతరు చేయడం క్షమించరాని నేరమన్నారు. బీజేపీ తన బండారం బయటపడుతుందన్న భయంతోనే వివరాలు వెల్లడించకుండా ఎస్‌బీఐపై ఒత్తిడి చేస్తున్నట్టు విమర్శించారు.. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం వెంటనే ఎన్నికల బాండ్లు వెల్లడించాలని సుప్రీంకోర్టు ఆదేశాలను దిక్కరించిన ఎస్‌బీఐ చైర్మెన్‌ను తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు ,రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు ,మండల కార్యదర్శి అందుగుల హనుమంతు, సీఐటీయూ మండల కన్వీనర్ దయానంద్, నాయకులు బొడ్డు బాల సైదులు, శ్రీనివాస్,వెంకన్న, గోపి, ఖజా మొయినుద్దీన్‌లి ,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-భూధాన్‌పోచంపల్లి

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో బీఆరెస్ పార్టీని నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పోచంపల్లి మండలం, మున్సిపాలిటీకి చెందిన నాయకులు పద్మశాలి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తడక రమేష్, కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి, మాజీ యంపిటిసి కొట్టం కరుణాకర్ రెడ్డి, మైల అయిలయ్య, మాజీ వార్డ్ మెంబర్ కోయడ శ్రీనివాస్ గౌడ్,మద్ది మదుసూదన్ రెడ్డి,ఎలగందుల నర్సిమ్మ,ఎడ్ల లింగస్వామి,మాజీ సర్పంచ్ తింగల్ కార్ వెంకటేష్,మాజీ సర్పంచ్ ఆకుల శ్రీలతా మదుసూదన్,పెద్దల బాలయ్య, కొట్టం ప్రకాష్ రెడ్డి,కొట్టం వేమన్ రెడ్డి,కొట్టం శ్రీనివాస్ రెడ్డి,గుత్త శేఖర్, కొమరెల్లి ప్రతాప్ రెడ్డి మరియు 150మంది బీఆరెస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండలపార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, బ్లాక్ అధ్యక్షులు తడక వెంకటేష్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మర్రి నరసింహ రెడ్డి, జిల్లా నాయకులు రాఘవ రెడ్డి, మదుసూదన్ రెడ్డి, మోహన్ రెడ్డి గారు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలుగా సుజాత

నవతెలంగాణ-నిడమనూరు




పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన జిల్లా కమిటీని ఆదివారం నల్గొండ కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షురాలుగా మండలంలోని ముప్పారం గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి కంచి సుజాత జిల్లా సహాయ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. సోమవారం మండల కేంద్రం లో వారు విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తాము నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

నేడు సమాచార హక్కు చట్టంపై అవగాహన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల కేంద్రంలో మంగళవారం బస్ స్టాండ్ సమీపంలో ఉన్న కేవైఆర్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11.30కు ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ, సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రేమ సేవా సదనం డైరెక్టర్ మొహమ్మద్ ఖుర్షీద్ పాషా సోమవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. పారదర్శక పాలన, జవాబుదారీ తనం ,సమాచార హక్కు చట్టంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార ముఖ్య కమిషనర్ డా వర్రే వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఎం ఏ కరీం, సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డా యర్రమాద కృష్ణా రెడ్డి, రాష్ట్ర మాజీ ప్రజాప్రతినిధులు సంఘం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు ఆకవరం మోహనరావు తదితరులు హాజర్ కానున్నా రన్నారు. స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఆర్టీఐ కార్యకర్తలు,సామాజిక కార్యకర్తలు, యువకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఖుర్షీద్ పాషా కోరారు.

'పూసపల్లి కుట్ర కేసును ఎత్తివేయాలి'

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారాని కొచ్చీ రాగానే సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర, రాష్ట్ర, జిల్లా, స్థానిక నాయకత్వంపై పూసపల్లి కుట్ర కేసును, ఊసపెళ్లి కుట్ర కేసును బనాయి ంచిందని, ఆ కేసులను ఎత్తి వేయాలని డిమా ండ్ చేస్తూ ఆలేర్ పట్టణంలో సోమవారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయం వద్ద పోస్టర్ విడుదల చేశారు. అత్యంత దుర్మార్గమైనదని, ప్రజాపాలనగా చెప్పుకొంటున్న కాంగ్రెస్ పాలన బీజేపీ, బీఆరెస్ పాలనల కొనసాగింపుకు నిదర్శనమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ తదితరులను ఖమ్మం సమీపంలో ఫిబ్రవరి 14న అరెసు చేసి, 17న రిమాండ్ చేసారన్నారు. పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యులుగా పనిచేస్తున్న సాదినేని వెంకటేశ్వరరావును, పార్టీ రాష్ట్ర నాయకులు, 'రైజింగ్ న్యూడెమోక్రసీ' సహ సంపాదకులుగా పనిచేస్తున్న కె. గోవర్ధన్, బయ్యారం మాజీ జెడ్పీటిసి, అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్న గౌని ఐలయ్య, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ జె.సీతారామయ్య, తదితరులపై రాజద్రోహం,అక్రమ ఆయుధాల చట్టంలోని పలు సెక్షన్ల క్రింద కేసును మోపారని,పోలీసులు అల్లిన యీ కట్టుకథలను ప్రజలు, ప్రజాస్వామికవాదులందరూ తీవ్రంగా ఖండించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి కె. అడివెయ్య, పార్టీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరీ సహదేవ్, నాయకులు గడ్డం నాగరాజు, ఎలగందుల సిద్దులు, టంగుటూరు సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, మర్జోడు సిద్దేశ్వర్ , బూస శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ మండల అధ్యక్షునిగా గణేష్

నవతెలంగాణ-బొమ్మలారామరం



ఎస్ఎఫ్ఐ మండల 3వ మహాసభ సోమవారం నిర్వహించగా మండల నూతన అధ్యక్షునిగా మైలారం గణేష్, కార్యదర్శిగా ధరావత్ గణేష్‌ను ఎన్నుకున్నట్టు తెలిపారు. అలాగే బొమ్మలరామారం నూతన కమిటీని 12 మందితో ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రెగ్యులర్ ఎంఈఓను నియమించాలని, ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో బాలికలకు తగినన్ని వాష్‌రూమ్‌లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ ఎన్నికకు సహకరించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీకి, మండల కమిటీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులుగా అఖిల్ శివరాం సహాయ కార్యదర్శిగా ప్రభాస్ గణేష్ జిల్లా కమిటీ సభ్యులుగా జస్వంత్ రాజశేఖర్ దామోదర్ విగ్నేష్ ఎన్నికయ్యారు.



మేకనబోయిన శేఖర్ కుమారుడు మృతి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట మండల పరిధిలోని 11వ వార్డు రాయన్ గూడెం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మేకనబోయిన శేఖర్ కుమారుడు మేకనబోయిన సందీప్‌కుమార్ (31)అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు.కాగా సోమవారం అతని మృతదేహానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాయనిగూడెం గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు మేకనబోయిన శేఖర్ తన కుమారుని పెండ్లి చేసే వయస్సులో అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమన్నారు. అతనికి వారి కుటుంబానికి సంతాపం సానుభూతి తెలిపి మనోధైర్యాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, చెరుకు ఏకలక్ష్మి, కోటగోపి, జిల్లా కమిటీ సభ్యులు జే.నర్సింహారావు, వీరబోయిన రవి, చిన్నపంగు నర్సయ్య, కొప్పుల రజిత, రైతుసంఘం నాయకులు మందడి రాంరెడ్డి, నారాయణ వీరారెడ్డి, కేశవరెడ్డి, చెరుకు సత్యం, నాగిరెడ్డి, శేఖర్‌రెడ్డి, గుర్ర వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలను బలోపేతం చేద్దాం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

తెలంగాణ విద్యార్థులను ఉద్యమంలో మమేకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన,ఐక్య కార్యాచరణ కార్యక్రమాలు పిడమర్తి లింగయ్య చేశారు.ఆ ఉద్యమ స్ఫూర్తితో ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు.సోమవారం మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు మాజీ బీఆర్ఎస్ నాయకుడు పిడమర్తి లింగయ్య జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్‌లో సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్‌పార్టీలోకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఎస్‌కె.సయ్యద్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ-మోత్కూర్



అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మోత్కూర్ హెడ్ కానిస్టేబుల్ నరసింహ ప్రయాణికులతో అన్నారు. మోత్కూర్ బస్టాండ్‌లో ప్రయాణికులకు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపిల్లలను ఎత్తుకుపోవడం, అపరిచిత వ్యక్తులు పిల్లలకు స్వీట్లు, చాక్లెట్లు ఇచ్చిన తీసుకోవద్దని, తమ పిల్లలను జాగ్రత్తగా ఉండే విధంగా తల్లిదండ్రులు చొరవ చూపాలని అన్నారు. ఇంటికి తాళం వేసి ఊరు వెళ్ళిముందు ప్రజలు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని, లేదా చుట్టుపక్కల వారిని అప్రమత్తం చేసి వెళ్లాలని, రాత్రి వేళల్లో దొంగతనాలు జరగకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కానిస్టేబుళ్ళు, పిసి నరేష్, హెూమ్‌గార్డ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సాగుతున్న ప్రతిష్ఠామహోత్సవాలు



కోదాడరూరల్: పట్టణంలో పునర్నిర్మించిన కోదండ రామస్వామి దేవాలయంలో ప్రతిష్ఠామ హోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మూడవరోజు సోమవారం యాగశాల వద్ద ఏర్పాటుచేసిన 18 హోమగుండాల వద్ద దంపతులు యాగ కార్యక్రమాలను నిర్వహించారు. విమాన శిఖరాలకు జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ప్రతిష్ఠానిర్వహణ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఎస్ఐగా ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-శాలిగౌరారం



మండల నూతన ఎస్ఐగా వి. ప్రవీణ్ కుమార్ సోమవారం బధ్యతలు స్వీకరి ంచారు.అయన నల్ల గొండ సీసీఎస్‌లో పనిచేస్తూ బదిలీ పై వచ్చారు. ప్రస్తుతం ఎస్ఐగా పనిచేస్తున్న ఐలయ్య సీసీఎస్ నల్గొండ కు బదిలీ పై వెళ్లారు.

విధుల్లోకి తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-చండూరు



స్థానిక జెడ్పీహెచ్ఎస్ స్కూల్లో పది సంత్సరాలుగా మధ్యాహ్నం భోజనం కార్మికులుగా పనిచేస్తున్నా మమ్మల్ని తొలగించడం బాధాకరమని, తిరిగి మమ్మల్ని వీధిల్లోకి తీసుకోవాలని కోరుతూ కార్మికులు ఎంఈఓ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. తమకు న్యాయం చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో వంట కూలీలు ముదిగొండ సంతోష భూతరాజు పద్మ, దోమల ధనమ్మ, పేర్ల రాజమ్మ ఉన్నారు.

విద్యుద్ఘాతంతో రైతు మృతి

నవతెలంగాణ-బీబీనగర్

విద్యుద్ఘాతంతో రైతుమృతి చెందిన ఘటన సోమవారం మండలంలోని పెద్దపలుగు తండాలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం తండాకు చెందిన బానోతు బిచ్య(60) రోజు మాదిరిగా తన వ్యవసాయ పొలం వద్ద బోరు మోటర్ వేయడానికి వెళ్ళగా మోటార్ ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్కు గురై అక్కడే మృతి చెందినాడు. స్థానికులు, కుటుంబసభ్యులు గమనించి బిచ్యను భువనగిరి ఏరియా హాస్పిటల్ తరలించగా డాక్టర్లు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపాడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. గ్రామస్తులు స్థానికులు మాట్లాడుతూ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే రైతు మృతి చెందినట్లు ఆరోపించారు. మోటార్ వద్ద వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయని పలుమార్లు స్థానిక లైన్‌మెన్‌కు విన్నవించుకున్నా కానీ రేపు మాపు చేస్తానంటూ లైన్‌మెన్ నిర్లక్ష్యం వహించడంతో రైతు మృతి చెందినట్లు గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు ఆరోపించారు. రైతు కుటుంబానికి ప్రభుత్వం తరపున, విద్యాత్ శాఖ తరపున ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | మార్చి 19, 2024 | www.navatelangana.com

అన్ని వర్గాల సంక్షేమమే మోడీ లక్ష్యం

నవతెలంగాణ-పెద్దవూర

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పని చేస్తోందని బీజేపీ నాగార్జున సాగర్ ఇన్‌చార్జి కంకణాల నివేదిత రెడ్డి అన్నారు. సోమవారం పెద్దవూర ఏర్పాటు చేసిన లాభార్థి సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన కింద 80 కోట్ల భారతీయులకు ఉచిత రేషన్ పంపిణీ, పీఎం ఆవాస్ యోజన కింద నాలుగు కోట్లకుపైగా పేదలకు పక్కా ఇల్లు ఇచ్చారన్నారు. తుంగతుర్తి బసిరెడ్డిపల్లి గేమ్ నాయక్ తండ కొత్తలూరు నుండి అధిక సంఖ్యలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు ఏరు కొండ నర్సిహ్మ,జిల్లా కార్యదర్శి పెందోటి శిరీష, జిల్లా ఎస్టీ మోర్చా అధికార ప్రతినిధి రమవత్ దినేష్ నాయక్, ఎస్టీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పాల్తి శంకర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల సరేష్, పల్లెబోయిన ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలు సజావుగా జరగాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రస్తుతం జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను సజావుగా జరపాలని ట్రస్మా ఫేస్ వన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరేందర్ రెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం రామ్మోహన్ జి రవీందర్ రెడ్డి కోరారు. సోమవారం మిర్యాలగూడ ట్రస్మా ఫేజ్-1 సర్వ సభ్యుల సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఎన్నికలు నిర్వహించారు . పట్టణ అధ్యక్షునిగా . శ్రీపతి శ్రీనివాస్ (నేతాజీ స్కూల్, హౌసింగ్ బోర్డు), సెక్రెటరీగా ఎస్.సోమయ్య (న్యూ జనరేషన్ స్కూల్, చైతన్య నగర్), కోశాధికారిగా పి.రాజు (నీరజ స్కూల్, ఎఫ్‌సిఐ), ఉపాధ్యక్షులుగా కె. ప్రవీణ్ కుమార్ (శ్రీ విద్య స్కూల్, రవీంద్ర నగర్), జాయింట్ సెక్రెటరీ గా బచ్చు హరినాథ్ (మై ఫ్యామిలీ, రెడ్డి కాలనీ), మహిళా ప్రతినిధి గా కె చంద్ర కళ (గ్రీన్ వుడ్, రామచంద్ర గూడెం), కార్యనిర్వాహక సభ్యులు గా కె. శీనయ్య (వేద స్కూల్) శ్రీమతి. కె. అనిత (శ్లోక స్కూల్) లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కొత్త జనరల్ బాడీ సభ్యులకు ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి అమరేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కె.కె జయరాజన్ జిల్లా లీగల్ అడ్వైసర్ . మల్లు రవీందర్ రెడ్డి, జిల్లా గేమ్స్ సెక్రెటరీ రమేష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఫ్రాన్సిస్ చెరియన్ తదితరులు అభినందనలు తెలిపారు.

నమ్మిన సిద్ధాంతం... నిండైన జీవితం

- మానవత్వం మూర్తీభవించిన వీరనారి
- నేడు మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



మల్లు స్వరాజ్యం ... ఈ పేరు యావత్ తెలంగాణకే కాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పరిచయం అక్కరలేని యోధురాలు. ఆమె 500 ఎకరాల భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగింది. అడవుల్లో, గిరిజన గుడిసెల్లో పోరాడింది. వెట్టి బ్రతుకుల వెతల తీర్చడం కోసం భూమి భుక్తి విముక్తి కోసం దొరతనాన్ని సవాల్ చేసి 14 ఏండ్ల చిరుప్రాయంలోనే తెలంగాణ సంస్థానంలో దొరలు, భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా అన్న భీమిరెడ్డి నర్సింహారెడ్డి చేయి పట్టుకొని అడవుల్లోకి వెళ్లింది... ఆమెకు 21 ఏండ్లు వచ్చిందాక ఇల్లు మొఖం చూడలే. స్వాతంత్ర పోరాటకాలం అది.. బంధువులు అప్పటికే పోరాటంలో ఉన్నారు. ఆ సమయంలోనే స్వరాజ్యం 1930 -31 కాలంలో తుంగతుర్తి తాలూకా కరవిరాల కొత్తగూడెంలోని భీమిరెడ్డి రామిరెడ్డి, చొక్కమ్మ దంపతులకు జన్మించింది. పువ్వు పుట్టగానే పరిమళించినట్లు చిన్న వయసులోనే దోపిడీ, పీడనపై పిడికిలి బిగించింది.

ఆనాటి ఆడపిల్లలకు చదువుకోవడం తక్కువ... గుర్రపు స్వారీ, ఆట పాటలు భూస్వామ్య కుటుంబంలోని ఆడ పిల్లలకు అరుదుగా ఉండేది. ఆ సమయంలోనే స్వరాజ్యం గుర్రపు స్వారీ, ఈత ఈదడం అన్న భీమిరెడ్డితో నేర్చుకుంది. తల్లి చొక్కమ్మకు తన బిడ్డను బాగా చదివించాలనే తపన ఉండే... స్వరాజ్యంకు చదువు కోవాలని ఉన్నా ఆనాటి పరిస్థితులు, చదువుకోవాల్సిన వయస్సులో దొరలు, భూస్వామ్యుల ఆగడాలు, సామాన్య జనం గోస... నైజాం దురాగతాలు అన్నీ కళ్లారా చూసి చలించి చావైన బతుకైనా జనం కోసమే అనుకుంది. అన్నతో కలిసి ఆయుధం పట్టి అడవి బాట పట్టింది. ఝాన్సీ లక్ష్మీ భాయి, ఓరుగల్లు ఏలిన రాణి రుద్రమదేవి ప్రభావం స్వరాజ్యం మీద పడింది.

అమ్మమ్మ ఊరు రామన్నగూడెం చుట్టూ విప్లవ వాతావరణం వేడెక్కింది. అప్పటికే బంధువులు కొందరు పోరాటంలో ఉన్నారు. అమ్మమ్మ ఊరు అర్వపల్లి. వాళ్లకు 4 వేల ఎకరాల భూమి ఉంది. దేవుడి మాన్యం మరో రెండు వేలు వీరి అధీనంలో ఉంది. జాజిరెడ్డిగూడెం, రామన్నగూడెం, సీతారాంపురం గ్రామాలు పూర్తిగా వీరి అధీనంలో ఉండే... భూస్వామ్య కుటుంబాల్లో సంప్రదాయ, సనాతన భావాలు, ఆడపిల్లల పట్ల ఆంక్షలు, పరదా చాటు జీవితాలు ఉండే. బయటి ప్రపంచానికే కాదు బయటి స్త్రీలను కూడా పరదా చాటు నుండే చూసే కట్టుబాట్లు ఉండేవి. ఆ పరిస్థితిలో స్వరాజ్యం కాశ బోసి మగపిల్లతో కబడ్డీ ఆడింది. బాబాయి కోణారెడ్డి కోపగిస్తే తప్పు ఎందకని ఎదురు తిరిగింది. 8 ఏండ్లకే తండ్రి చనిపోవడంతో ఇంటి బాధ్యత చిన్నానే చూసేది. ఆరోజుల్లో చిన్నతనంలో వయస్సు మళ్లిన ముసలి వారితో ఆడపిల్లలకు పెండ్లీలు చేస్తుండే. వారి బాధలు చూసి చలించి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సంఘం పెట్టి పోరాడి అడ్డుకున్నది.

(1951 అక్టోబర్ 21న) సాయుధ పోరాట విరమణ....

పోరాట కాలంలో ఆమెను పట్టుకోవడం కష్టమైంది. గత్యంతరం లేక స్వరాజ్యం గారి మీద 10 వేల రివార్డ్ ప్రకటించింది. ఎవ్వరికీ స్వరాజ్యంగాగా తెల్వదు. ఏ ప్రాంతానికి వెళితే ఆ ప్రాంతంలో మారు పేర్లు ఎల్లమ్మ, రాములమ్మ, మైసమ్మ, ముత్తమ్మ రాజక్క గా మార్పు చేసుకుంటూ వెళ్ళేది. అందుకే పోలీసులు, రజాకార్లు కనిపెట్టలేక రివార్డ్ ప్రకటించారు. యూనియన్ సైన్యాలతో ఖాసీం రజ్వీ రాజేపడిన తర్వాత కమ్యూనిస్టుల పై పడి ఎక్కడ దొరికితే అక్కడా కాల్చి చంపిర్రు. నాయకుల ఆచూ కి కోసం జనాని పట్టుకోని పిట్టలను కాల్చి చంపినట్లు చంపేశారు. అప్పుడే స్వరాజ్యంపై 10వేలు రివార్డ్ ప్రకటించిర్రు. దొరికితే చంపాలని కసి...కానీ స్వరాజ్యం ఎవ్వరీ కంట్లో పడకుండా తిరిగింది. కారణం.. గిరిజన తండాలు, అడవుల్లో స్థావరాలు చేసుకోవడం... ఒంటరిగా ఏ ఒక్కడు కూడా స్వరాజ్యం కోసం తిరిగే ధైర్యం చేయలేదంటే వారి ధైర్య సాహసాలు ఎంత గొప్పవో... చాలా సార్లు రాజకార్ల, సైన్యాల కంటపడి తప్పించుకున్న సందర్భాలూ వున్నాయి. 1951 అక్టోబర్21న సాయుధ పోరాట విరమణ జరిగింది.

ఎమ్మెల్యేగా మొదటిసారి 1978 నుండి 1983 వరకు....

1978లో తుంగతుర్తి నుండి గెలిసి అసెంబ్లీలో అడుగు పెట్టినప్పుడు చప్రాసి అడ్డుకున్నరట... కారణం ఆమె సాధారణ వేషధారణ...ఆమె ప్రజా జీవితం ఆసాంతం కూడా సాదా సీదాగానే గడిపింది. నిజంగా ఆమె ఒక ధైర్యం,ఒక పోరాటం, ఒక చైతన్యం, ఒక విప్లవం, ఒక ఉద్యమం, ఆమె జీవితమే ఆదర్శం...60 ఏండ్లు ప్రజా పోరాటంలో ఉండి చివరి శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడిన నిండైన జీవితం ఆమెది.. ఆమె జీవితం, పోరాటాల చరిత్ర భావితరాలకు ఆదర్శం. ఆమె చివరి దశలో దేశంలో జరుగుతున్న కుల, మత విద్వేషాలను నిరసించింది. ప్రజలు ఐక్యతతో తిప్పి కొట్టాలని చెప్పింది.

అనారోగ్య సమస్యలతో 2022 మార్చి 19న 93 సంవత్సరాల వయస్సులో కన్ను మూసింది. ఆమె ద్వితీయ వర్ధంతి సభ నేడు సూర్యాపేట జిల్లా రాయని గూడెంలో జరుగుతుంది.

వైభవంగా లక్ష్మీనరసింహుని కల్యాణ మహోత్సవం

- హాజరైన మంత్రులు కోమటిరెడ్డి తుమ్మల
- ఉదయం శ్రీరామావతారంలో నరసింహుడు

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణమహోత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండువగా కొనసాగింది. భక్తజనం తిలకిస్తుండగా బలం అనే తంతు సాక్షిగా లోకకళ్యాణార్థం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు .బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కల్యాణ వేదికపై శాస్త్రోక్తంగా కల్యాణ తంతును నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం లక్ష్మీ నరసింహ స్వామిని హనుమ వాహన సేవ పై రామావతారంలో ఊరేగించారు. స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలతో వధూవరులు అలంకరించి గజవాహన సేవతో ఊరేగించి కల్యాణ మండపంలో కొలువు తీర్చి ఆగమశాస్త్ర ప్రకారం వేద పండితులు రుత్వికులు అర్చక స్వాములు కల్యాణ మంత్రాలను ఉచ్చరిస్తూ ముక్కోటి దేవతల సాక్షిగా లక్ష్మీ నరసింహ కల్యాణ మహోత్సవాన్ని చేపట్టారు. తులా లగ్నంలో మంగళ్య ధారణ గావించారు. ఉత్సవంలో అర్చక స్వాములు పండితులు నిర్వహించిన రక్షాబంధన్ జీలకర బెల్లం యజ్ఞోపవేదం మాంగళ్యధారణ పూజలు నిర్వహిస్తూ వారి విశిష్టతను వర్ణిస్తూ జరిపించిన మహోత్సవాన్ని భక్తులు తిలకించి తరించారు. ఉత్సవాల్లో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ ఎం. హనుమంతరావు స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు .ఈ కార్యక్రమంలో ధర్మకర్త బి.నరసింహమూర్తి , ఈఓ భాస్కరరావు తో పాటు అధికారులు పాల్గొనగా స్వామివారి కల్యాణ మహోత్సవ వ్యాఖ్యాతగా మైలవరపు శ్రీనివాసరావు వ్యవహరించారు.



ఉచిత వైద్య శిబిరం

బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడు రోజుల నుండి కొత్తపేట చెందిన సాయి సంజీవని హాస్పిటల్ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద కల్యాణ కట్ట వద్ద ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలు

ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉదయం శ్రీనివాస్ అండ్ పార్టీతో భజన శ్రీకృష్ణ బృందంతో భజన కార్యక్రమం అనంతరం మైలవరపు శ్రీనివాసరావుతో నరసింహతత్వం వైభవం అనే విషయంపై ఉపన్యాసం చేపట్టారు. సాయంత్రం గోదా నరసింహరావుతో సంగీత కార్యక్రమం, ముదాపాక బాల సుందరం భాగవతార్ తో విరాటపర్వం అనే హరికథ గానం జరిగింది.

నేడు రథోత్సవం

ఉత్సవాల్లో భాగంగా మరో ముఖ్య వేడుకైన రథోత్సవాన్ని మంగళవారం రాత్రి నిర్వహించనున్నారు .కల్యాణ దారుడైన లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవంలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు.







నిధులు మంజూరు చేయడంపట్ల మంత్రి ఉత్తమ్‌కు కృతజ్ఞతలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్‌నగర్ మండలంతో పాటు నియోజకవర్గంలో పలు గ్రామాలకు లింకురోడ్లు కాలువలపై బిడ్జిల నిర్మాణానికి సుమారు రూ. 100 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, ముదిరాజ్ మత్స్య శాఖ సంఘం అధ్యక్షులు శీలం శ్రీనివాస్ కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ లింకు రోడ్లకు నిధులు మంజూరు చేయడం వల్ల పలు గ్రామాలకు నూతనంగా రోడ్లు సౌకర్యం ఏర్పాటు కావడంతో పాటు గ్రామాల మధ్య దూరం తగ్గుతుందన్నారు.రవాణా సౌకర్యం ఏర్పడుతూ ఆయా గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి సాధించడానికి వీలవుతుందన్నారు.రానున్న వేసవికాలంలో చెరువులలో పూడుకతీతను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సంఘం కార్యదర్శి చింతకాయలమల్లయ్య, రాము, వెంకన్ననర్సయ్య, పాల్గొన్నారు.

వట్టివేళ్లతో మంచినీటిని అందజేయడం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్



ఆరోగ్యకరమైన ఆయుర్వేద మూలిక వట్టివేళ్లతో మంచినీటిని అందజేయడం అభినం దనీయమని పట్టణ సీఐ రాము పేర్కొన్నారు. సోమవారం పట్టణ ంలో పోలీస్‌స్టేషన్ పక్కన వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవికాలంలో దాహార్తులకు నీరందించడమే కాక వట్టివేళ్లతో కలిపిన నీటిని అందించడం అభినందనీ యమన్నారు. యువత సామాజిక సేవా కార్యక్ర మాలలో చురుకుగా పాల్గొనాలన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన వాసవి యూత్ క్లబ్ సభ్యులను ఆయన అభినం దించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్నగౌడ్, వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఇమ్మడి అనంతచక్రవర్తి, డాక్టర్ వంగవీటి భరత్‌చంద్ర, కోశాధికారి గుడిగుంట్ల అఖిల్, ఓరుగంటి నిఖిల్,సుజిత్, ప్రశాంత్, భరత్‌రెడ్డి, వశిష్ట, వైశ్య సంఘ నాయకులు గరిన శ్రీధర్,రాయపూడి వెంకటనారాయణ, వంగవీటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నియోజకవర్గ పాస్టర్స్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాకేంద్రంలోని 5 వ వార్డు శాంతినగర్ బేతెస్థ మినిస్ట్రీస్ క్యాంపస్ నందు సోమవారం సూర్యాపేట పట్టణ ,నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్, జిల్లా పాస్టర్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాపట్లకు చెందిన పాస్టర్ సి. హెచ్. డేవిడ్ యేసు క్రీస్తు యొక్క గొప్పదనం, ప్రేమ, క్షమాపణలను దైవ సేవకులను పురికొల్పారు. దైవజనులు అందరు కలిసి జిల్లా అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ కరుణ శ్రీ దంపతులకు ఆశీర్వచనాలు అందజేసి ఘనంగా సత్కరించారు. సూర్యాపేట పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రేవ.ఇంజమూరి గాబ్రియేల్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమములో రెవ.డాక్టర్ జాన్ మార్క్, రెవ డాక్టర్ అజర్య జే. డేవిడ్ నాయక్, పాస్టర్ ఇరుగు సంసోన్, డేవిడ్ బొందుగుల హైదరాబాద్,డాక్టర్ జి శాంతయ్య,బి.ప్రశాంత్, డి.లాకునాయక్, నియోజకవర్గ అధ్యక్షులు జలగం జెమ్స్, జోయల్, చివ్వెంల అధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్, రెవ.పందిమార్క్, జి.బాబురావు, రూరల్ అధ్యక్షులు ఎల్క ప్రభాకర్, బొక్క ఏలీయారాజు, ఎర్పుల క్రిస్టోఫర్, బి.జాన్‌పాల్, శ్యాంసన్, శాగ జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నల్గొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ఆయన నివాసంలో సోమవారం నందికొండ కాంగ్రెస్ నాయకులు,అల్ ఇండియా బంజారా సేవాసంఘం పట్టణ అధ్యక్షులు రమావత్ మోహన్ నాయక్, రామ్మోహన్ రావు(రాంబాబు), చిన్నిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి తెలంగాణ తల్లి సోనియమ్మ కు కానుక ఇవ్వాలని పిలుపునిచ్చారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

మున్సిపాలిటీ పరిధిలోని బాబన్‌సాహెబ్‌గూడెంకు చెందిన నర్ర బుగ్గమ్మ మృతి మృతి చెందారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ వార్డ్ మెంబర్ వంటేపాక సరోజ శ్రీను, వంటపాక నాగయ్య, చింతల శ్రీనివాస్ , మహమ్మద్ ముజీబ్ నాయక్, గద్దపాటి నరసింహ, వంటపాక ఏసురత్నం, సింగం రమేష్, సీత ముత్తయ్య, వరికుప్పల యాదగిరి, భూపతి సైదులు పాల్గొన్నారు.